## పుష్ప 3 వెనుక పక్కా వ్యూహం




పుష్ప 1 ది రైజ్, పుష్ప 2 ది రూల్ తర్వాత పుష్ప 3 ది రోర్ ఉంటుందని మా సైట్ ఫిబ్రవరిలోనే ఎక్స్ క్లూజివ్ అప్డేట్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పుడు దానికి అనుగుణంగా అడుగులు పడుతున్నాయి. ఇటీవలే విడుదలైన మారుతినగర్ సుబ్రహ్మణ్యం ప్రమోషన్లలో భాగంగా మాట్లాడిన రావు రమేష్ మూడో భాగంలోనూ తనకు ఎక్కువ స్కోప్ ఉంటుందని చెప్పడంతో అనధికారికంగానే అఫీషియల్ ముద్ర వచ్చినట్టయ్యింది. ఒకవేళ ఇదే నిజమైతే స్టార్ హీరోల్లో మొదటి మూడు భాగాల ప్యాన్ ఇండియా మూవీ చేసిన వాడిగా అల్లు అర్జున్ పేరు ప్రత్యేకంగా నిలిచిపోతుంది. ఇక వ్యూహం సంగతి చూద్దాం. పుష్ప 2 డిసెంబర్ లో రిలీజయ్యాక బన్నీకి చాలా గ్యాప్ రానుంది. అట్లీతో ప్రాజెక్టు ఓకే అయ్యిందని పదే పదే లీక్ కావడం తప్పించి నిజంగా ఉంటుందా లేదానే కన్ఫర్మేషన్ దొరకడం లేదు. త్రివిక్రమ్ శ్రీనివాస్ స్క్రిప్ట్ పనులు ఇంకా కొలిక్కి రాలేదు. స్పిరిట్, యానిమల్ పూర్తి చేసి 2028 తర్వాత కానీ సందీప్ రెడ్డి వంగా అందుబాటులోకి రాడు. సో అల్లు అర్జున్ కనక పుష్ప 3 సిద్ధంగా ఉంచుకుంటే వచ్చే ఏడాది లేదా ఆ పై సంవత్సరం దాన్ని విడుదల చేయడం ద్వారా గ్యాప్ లేని సంకేతాన్ని అభిమానులకు పంపుకోవచ్చు. ఇది నిజమా కాదాని తెలిసేది కూడా పార్ట్ 2 షో పడ్డాకే. ఈ లెక్కన దర్శకుడు సుకుమార్ పుష్ప 3 కోసం మరికొంత కాలం ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. రిలీజ్ డేట్ ఇంకా చాలా దూరంలో ఉంది కాబట్టి పబ్లిసిటీ విషయంలో తొందరపాటు చూపించే ఉద్దేశంలో సుక్కు బృందం లేదు.

## శ్రీ విష్ణు వన్ మ్యాన్ షో.. ఆకట్టుకుంటున్న 'స్వాగ్' టీజర్

'సామజవరగమన', 'ఓం భీం బుష్' సినిమాలతో సూపర్ హిట్‌లు అందుకున్న హీరో శ్రీ విష్ణు మరో కామెడీ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం స్వాగ్ ఈ సినిమాకు హసిత్ గోలి దర్శకత్వం వహిస్తుండగా.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వ ప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఇక ఈ చిత్రంలో పెళ్లి చూపులు ఫేమ్ రీతూ వర్మ కథానాయికగా నటిస్తుండగా.. మలయాళ సీనియర్ నటి మీరా జాస్మిన్ కీలక పాత్రల్లో నటిస్తుంది. ఇప్పటికే స్వాగ్ గ్లింప్స్ విడుదల చేసిన చిత్రబృందం తాజాగా టీజర్‌ను పంచుకుంది. ఈ టీజర్‌ను చూస్తుంటే స్టోరీని రివీల్ చేయకుండా శ్రీ విష్ణు మరోసారి తన కామెడీతో ప్రేక్షకులను ఆకట్టుకోబోతున్నట్లు తెలుస్తుంది. ముఖ్యంగా శ్రీ విష్ణు నాలుగు పాత్రల్లో అలరించబోతుండగా.. రీతూ వర్మ కూడా డ్యూయల్ రోల్‌లో నటిస్తున్నట్లు టీజర్ చూస్తే తెలుస్తుంది. పీరియాడికల్ బ్యాక్‌డ్రాప్‌లో కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం రానుండగా.. దక్ష నగార్కర్, శరణ్య ప్రదీప్, సునీల్, రవిబాబు, గెటప్ శ్రీను, గోప రాజు రమణ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకు వివేక్ సాగర్ సంగీతం అందిస్తుండగా.. వేద రామన్ శంకరన్ సినిమాటోగ్రఫర్ గా వ్యవహరిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టి.జి.విశ్వ ప్రసాద్ ప్రొడ్యూస్ చేస్తున్నారు.






## సైమన్‌గా నాగార్జున..

### రజనీకాంత్ 'కూలీ' నుంచి కింగ్ ఫస్ట్ లుక్ రిలీజ్

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు అక్కినేని నాగార్జున పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా అభిమానులతో పాటు సినీ ప్రముఖులు బర్త్ డే విషెస్ తెలుపుతున్నారు. ఇక నాగార్జున నటిస్తున్న సినిమాల నుంచి కూడా అప్‌డేట్‌లను ప్రకటిస్తున్నారు మేకర్స్. ఇప్పటికే శేఖర్ కమ్ముల 'కుబేర' మూవీ నుంచి కింగ్ కొత్త పోస్టర్‌ను విడుదల చేసి బర్త్ డే విషెస్ తెలిపారు. ఇదిలావుంటే తాజాగా రజనీకాంత్ కూలీ నుంచి కింగ్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. తమిళ అగ్ర దర్శకుడు లోకేష్ కనగరాజ్ సూపర్ స్టార్ రజనీకాంత్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం 'కూలీ'. సన్‌పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధిమారన్ ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తుండగా.. తలైవ కెరీర్‌లో ఇది 171వ సినిమా. సౌత్ ఇండియన్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ ఈ చిత్రానికి సంగీతం అందించనున్నారు. ఈ చిత్రం ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. అయితే ఈ మూవీలో అక్కినేని నాగార్జున ఒక కీలక పాత్రల్లో నటిస్తున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఆ వార్తలను నిజం చేస్తూ కూలీ నుంచి నాగార్జున ఫస్ట్ లుక్ విడుదల చేశారు.నేడు నాగార్జున బర్త్‌డే సందర్భంగా.. విషెస్ తెలుపుతూ.. నాగార్జున లుక్‌ను వదిలారు. ఇక ఈ మూవీలో నాగార్జున సైమన్ అనే పాత్రలో కనిపించనున్నట్లు లోకేష్ అనౌన్స్ చేశాడు. కాగా ఈ పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అవుతుంది.



## భాగ్యశ్రీ బోర్సే అవకాశాలు నీటి బుడగేనా

ఊహించని విధంగా తీవ్ర నిరాశకు గురి చేసిన మిస్టర్ బచ్చన్ విడుదల ముందు వరకు హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే ఎంత హాట్ టాపిక్ అయ్యిందో చూశాం. రష్మిక మందన్న, శ్రీలీల, పూజా హెగ్డే లాగా అవకాశాలు క్యూ కడతాయని అందరూ భావించారు.దానికి తగ్గట్టే అమ్మడి గ్లామర్ షో పలువురు దర్శక నిర్మాతల దృష్టిలో పడింది. అయితే సినిమా దారుణంగా డిజాస్టర్ కావడంతో అమ్మడి అవకాశాల మీద ప్రభావం చూపించేలా ఉంది. తనను తీసుకోవాలని భావించిన పలు నిర్మాణ సంస్థలు ఇప్పుడు పునరాలోచనలో పడినట్టు తెలిసింది. మిస్టర్ బచ్చన్ బ్లాక్ బస్టర్ అయ్యుంటే లెక్క వేరుగా ఉండేది.రానా నిర్మాతగా దుల్కర్ సల్మాన్ హీరోగా రూపొందుతున్న కాంతాలో భాగ్యశ్రీ బోర్సేనే తీసుకున్నారు. కానీ ఇదింకా రెగ్యులర్ షూటింగ్ కి వెళ్ళలేదు. విజయ్ దేవరకొండతో గౌతమ్ తిన్ననూరి రూపొందిస్తున్న యాక్షన్ డ్రామాలో తనకు ఎక్కువ ప్రాధాన్యం ఉండదని అనధికార ఇన్ సైడ్ టాక్. పావు గంటకు పరిమితమయ్యే స్పెషల్ క్యారెక్టర్ ఇచ్చారని అంటున్నారు. లేదూ ఫుల్ లెన్త్ అయితే మాత్రం అదృష్టమే. అందం ఓకే కానీ పెర్ఫార్మన్స్ పరంగానూ ఈ అమ్మాయికి పెద్దగా మార్కులు పడలేదు. పైగా స్వంతంగా డబ్బింగ్ చెప్పడం డ్యామేజీని పెంచింది. హరీష్ శంకర్ కన్నా ఎక్కువ నష్టపోయింది తనే. ఎలాగూ హీరోయిన్ కొరత ఉంది కాబట్టి ఆ లోటుని వాడుకుని సరైన అవకాశాలు పట్టుకుని హిట్లు కొడితే భాగ్యశ్రీ బోర్సేకి మంచి భవిష్యత్తు ఉంటుంది. కాకపోతే సక్సెస్, ఓపిక ఈ రెండూ ఉండాలి. మీనాక్షి చౌదరి ఈ సూత్రాన్ని పాటించే బిజీగా మారిపోయింది.



## గేమ్ ఛేంజర్ తప్పించుకున్న గండం

గేమ్ ఛేంజర్ డిసెంబర్ విడుదలని దిల్ రాజు సందర్భం వచ్చిన ప్రతిసారి నొక్కి వక్కాణిస్తున్నారు కానీ ఆ డేట్ ఒక్కటి అఫీషియల్ గా ప్రకటించాలని ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు.డిసెంబర్ 20 అనే సమాచారం డిస్ట్రిబ్యూటర్లకు అనధికారికంగా వెళ్లిపోయినా దర్శకుడు శంకర్ నుంచి గ్రీన్ సిగ్నల్ రాగానే టీజర్ తో పాటు దాన్ని ఖరారు చేసే అవకాశం ఉంది. డిసెంబర్ 6 పుష్ప 2 ది రూల్ కు దీనికి మధ్య కేవలం రెండు వారాలే గ్యాప్ వచ్చేలా ఉన్నా ప్లానింగ్ లో మాత్రం ఎలాంటి మార్పు ఉండటం లేదు. దీన్ని కాసేపు పక్కన పెడితే గేమ్ ఛేంజర్ కు సంబంధించిన ఒక టెన్షన్ తగ్గింది. అదేంటంటే ఇప్పటిదాకా క్రిస్మస్ రేస్ లో ఉన్న అమీర్ ఖాన్ సితారే జమీన్ పర్ పోటీ నుంచి తప్పుకున్నట్టు ముంబై టాక్. నవంబర్ లోపు షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ రెండూ పూర్తి చేయడం అసాధ్యమని తేలడంతో హడావిడిగా రావడం కన్నా నెమ్మదిగా రిలీజ్ చేద్దామనే నిర్ణయానికి అమీర్ వచ్చారట. దీంతో చరణ్ కు ఊరట దక్కనుంది. ఎందుకంటే ఇప్పటికే ఓవర్సీస్ లో ముఫాసా ది లయన్ కింగ్ వల్ల థియేటర్ల సమస్య వచ్చేలా ఉంది. ఒకవేళ అమీర్ కూడా ఉంటే ఇబ్బంది ఎక్కువవుతుంది. సో ఇప్పుడు తను డ్రాప్ కావడం వల్ల సితారేకు ప్లాన్ చేసుకున్న స్క్రీన్లు గేమ్ ఛేంజర్ లాగేసుకోవచ్చు. అలా అని హిందీలో కాంపిటీషన్ లేదని కాదు. తేరి రీమేక్ బేబీ జాన్ డిసెంబర్ 25 వస్తుంది. దీన్నే పవన్ కళ్యాణ్ ఉస్తాద్ భగత్ సింగ్ గా చేస్తున్న సంగతి తెలిసిందే. అజిత్ విదయముయార్చి సైతం ఇదే డేట్ వైపు చూస్తోందట. ఏదైతేనేం వీలైనంత త్వరగా గేమ్ ఛేంజర్ బృందం విడుదల తేదీని బ్లాక్ చేసుకోవడం ఉత్తమం.

PMR Publication,Thurkayamjal 4-136/12, 9100900918